10-9-52

ఒప్పు చేరాలు

శ్రీ పట్టిరాజు సంజీవరావు

వెంకయ్య: అబ్బాయీ! రామారావు! ఇటు రారా! ఒకమాట...

రామారావు: వస్తున్నా. ఏమిటి?

వెంక: ఆఁ! ఏమీ లేదు. మీ మామ బసవయ్య నీకు వాళ్ళ అమ్మాయిని ఇస్తాట్ట! ఏదో యీ ఎండాకాలంలో ముడిపెడితే నాకూ తీరిపోతుందని...

రా: ఇప్పుడేమి తొందరా – ఈ కాస్త పరీక్షలు అవనీయండి.

వెం: తొందరంటా వేమిరా, తొందరని! ఏదో ఇద్దరి పెండ్లిండ్లూ చేసేద్దామని ఆయన సంకల్పము. ఇంతి ఖర్చు కలిసివస్తుందని. నన్ను మూడు మాసాలనుంచి వెంటబడి అడుగుతున్నాడు. మరి యేమంటావు?

రా: ఈ సంవత్సరము ఆగండి; నాకు బి. ఏ. ఒక సంవత్సరమన్నా అయిపోతుంది.

వెం: అతనూ కుటుంబీకుడు. ఇద్దరి పిల్లల పెండ్లీ ఒక్కసారే చేస్తే అన్ని విధాలా కలిసొస్తుందని అతగాడి మీదుకులూ—ఇంతకూ నీకు ఆ పిల్ల నచ్చిందా? ఏదో పూర్వంనించీ వస్తూన్న సంబంధం. నాకూ వదలుకోవడం ఇష్టం లేదు. ఈ కార్యం కాస్తా గట్టెక్కిందంటే నేనూ చీకూ, చింతా లేకుండా ఎక్కడైనా పడి వుండొచ్చు.

రా: నేను బసవయ్యమామ పిల్లను చేసుకోను.

వెం: అదేమిటిరా! ఎందుకని? రవ్వలాగాపిల్లఉంటే...చేసుకోనంటావేమిటి?

రా: పల్లెటూరి గబ్బిలాన్నా నన్ను చేసుకోమనటం! చదువుకున్నవాడిని; ఎవ్వరైనా చూస్తే నవ్విపోతారు.

వెం: ఎందుకు నవ్వుతారు? నవ్వేవాళ్లకు బుద్ధిలేదన్నమాట. చదువుకున్నంతమాత్రాన పూర్వమునించీ వస్తూన్న సంబంధం వదలుకోవటం మంచిది గాదు. నా మాట విను.

రా: నే నా గబ్బిలాన్ని చేసుకోను నాన్నా—ఏమైనా సరే. పూర్వంనించీవస్తే మాత్రం చేసుకోవాలని ఉందా? ఈ రోజుల్లో అల్లాంటి పిచ్చివేషాలు పనికిరావు. పిల్లవాళ్ళ పెండ్లిండ్ల విషయంలో పెద్దలు కలుగచేసుకోవడం మానేయాలి. వాళ్ళ ఇష్టంవచ్చినవాళ్ళను చేసుకోనివ్వాలి.

వెం: ఏమిటేమిటీ? వివాహంవిషయంలో బాధ్యత లేనపుడు ఇతర విషయాల్లో మాత్రం మాకేం బాధ్యతుందని?...డబ్బు పంపడం, అందుకు నానా గడ్డికరవడం యెందుకూ? నీ ఇష్టం వచ్చినట్లు వూరేటప్పుడు డబ్బు పంపమని తేగ ఉత్తరాలు రాస్తావు, ఎందుకు పంపాలి?

రా: వివాహవిషయాల్లో, మా ఇష్టం వచ్చినట్లు మీరు నడుచుకోవాలీ అన్నాను; అంతేగాని...

వెం: ఇంతకూ ఎవరిని చేసుకుంటానంటావో తేల్చు! ఊఁ...మీ అమ్మ కూడా ఆ పిల్లను చేసుకోవాలని అంటూ ఉండేది. పాపం, దాని రోజులు తీర్చుకొని అది పోయింది. మీ అన్నయ్య చేసుకోలేదు పెద్దమామయ్య పిల్లని. దాని

(54-వ పేజీ చూడండి)

బస్తీ మోజు

(29-వ పేజీ తరువాయి)

కేం తక్కువైందిరా? నిక్షేపంలాంటి పిల్లను చేసుకోనంటావు.

రా: మీ రెన్ని చెప్పినాసరే. ఇంతే. నేను బస్తీపిల్లను చేసుకుంటాను. చదువు రాని శుద్ధమొద్దు, నాగరకత అంటే యేమిటో తెలియని పశువు, అట్లాంటి దాన్ని నాబోటివాడికి అంటగట్టాలని మీరు ఎట్లా అనుకున్నారో ఆశ్చర్యంగా ఉన్నది.

వెం: అయిన సంబంధం వదులుకున్నామా, ఇక అది మళ్ళీ కలవటం దుర్లభం. కాళ్ళదగ్గర కొచ్చిన బేరం కాశికిపోయినా రాదంటారు. ఏదో పెద్ద వాడిని; నా మాట విను; ఎందుకు చెబుతున్నానో తెలుసుకో. మేము మాత్రం మీరు చెడిపోవాలని చెబుతామా?

రా: ఇంక ఆ పాతపద్ధతులు పనికి రావు. ఏ పిల్ల నచ్చితే ఆ పిల్లనే చేసుకోవాలిగాని, సంబంధము కలవదని, లేక పోతే మీకు ఇష్టమైనదనీ, పూర్వ సాంప్రదాయమనీ, వాళ్ళన్నారనీ వీళ్లన్నారనీ, పిచ్చినమ్మకాలు మానండి. ఇంతకన్నా మంచి సంబంధమే దొరుకుతుంది; లోకం గొడ్డుపోయిందా యేం?

వెం: ఇంతకూ నామాట వినవంటావు అంతేగా?

రా: అదిగారు నాన్నా-! కాలం మారింది నీకుమాత్రం తెలియదా? పల్లెటూరి సంబంధం చేసుకుని నన్నెట్లా అవస్థ పడమంటారు? సంసారం ఓ బండి లాంటిది. దాని రెండు చక్రాలూ ఒకే మాదిరిగా వుండాలిగాని, విధ విధాలుగా వుండిగూడదు. మీరయినా, నా బాగుకోసమే చెబుతున్నానంటున్నారు గాబట్టి - నామాటవిని బసవయ్య మామ మాట మళ్ళా ఎత్తకండి. అన్ని విధాలా అనువయిన సంబంధం మరొకటి తర్వాత చూసుకోవచ్చును.

వెం: చెప్పవలసినవాడిని, పెద్దవాడిని గనక చెప్పాను. ఇక నీ యిష్టం. తరువాత నీవే తెలుసుకుంటావు. ఆనాడు విచార పడితే లాభం లేదు. నామాట విను... వినవా...నీఖర్మ...అనుభవిస్తావు...

రా: ఖర్మాలేదు గిర్మాలేదు.

వెం: ఇంకెక్కడనైనా సంబంధం విచారించుకోమని వాళ్ళకు కబురు చెయ్యమంటావా?

రా: ముంచుకుపోయిందేమీ లేదు.

వెం: అదేంమాట? మనం చేసుకుంటే చేసుకుంటామని చెప్పాలి. లేకపోతే లేదని చెప్పాలి. కేవలం మనమీదే ఆశలు పెట్టుకుని వున్నాడు యింతవరకూ - ఏమంటావు?

రా: అయితే చెప్పెయ్యండి - యేమనేదేముంది?

వెం: సరి! ఇక నే చేయగలిగిందేముంది? ఎవరిఖర్మకు ఎవరు కర్తలు గనుక? - పొద్దెక్కింది - పోతాను.

రా: బొత్తిగా పల్లెటూరిదాన్ని చేసుకుంటే అన్నీ అనర్థాలేనాయె! రోజూ యింత కాఫీ నీళ్ళు కాచియివ్వటమయినా చేతవాలా? బస్తీ వ్యవహారాలే తెలియకండా అఘోరిస్తే-రే పెక్కడో, యే విశాఖపట్నంలోనో ఉద్యోగమయితే - నా బతుకు నవ్వులపాలైపోతుంది. ముందు జాగ్రత్తేమంచిది! బసవయ్య మామకు అల్లుళ్ళవటానికి తగ్గవాళ్లెంతో మంది వున్నారు.

* * *

రంగయ్య: పిల్లను ఆ పల్లెటూరు యెట్లా పంపేదండీ? ఎన్నడూ ఇల్లు విడిచి వెళ్ళనిది. పైగా యేమీ తెలియనిది. దాన్ని పంపడం నాకిష్టం లేదండీ...

వెంకయ్య: అదేమిటి రంగయ్య బావగారూ! అన్నీ ఎరిగినవారు మీరే ఇట్లా అంటారేం? పిల్ల యెప్పుడూ ఇక్కడే యెట్లా వుంటుంది?

రం: ఆపల్లెటూరు పంపనండీ—

వెం: పల్లెటూరు పల్లెటూరు అని మాటి మాటికీ అంటారు. మరిముందే తెలిసి ఉండి ఆ పల్లెటూరి సంబంధం యెందుకు ఇచ్చారు?

రం: పిల్లవాడు చదువుకున్నవాడు గదా అని—అంతేగాని పల్లెటూరి కాపురం చేయిద్దామనిగాదు. ఎక్కడైనా ఉద్యోగం దొరకదూ? చదువుకోని ఇంటిదగ్గర ఊరికే కూర్చోమంటారా?

వెం: చదువుకుంటే ఉద్యోగమే చేయాలా? ఏదో వున్నదిగా. వ్యవసాయం చూసుకుంటూ ఇంటిదగ్గర నా కళ్లముందు ఇద్దరూ ఉంటారు. అందులో పెద్దవాడు ఒక్కడే ఇంటిదగ్గర ప్రతిపనీ చూసుకోవలసివస్తుందే. ఇద్దరూ ఒకచోట

రు. 1-14-0 లు మాత్రమే పెట్టుబడి పెట్టి
రు. 1024/-లు సంపాదించండి

వివరములకు వ్రాయండి.

ఇండియన్ నేషనల్ పాలిసీ కంపెనీ
(Money Circulating Scheme)

పో. బా. నం. 889 జి. పి. ఓ. కలకత్తా 1,

స్థాపితము — 1935

ఇండియాలో ఇటువంటి కంపెనీలలో ఇదే మొదటిది. స్థాపింపబడినప్పటినుండీ ఈ కంపెనీ ఎక్కువపేరు ప్రఖ్యాతులతో ప్రజలకు సేవ చేయుచున్నది.

ఉంటే వ్యవసాయం తేలిగ్గా జరుగుతుం దని...

రం: ఇంత చదువూ చెప్పించి ఇంట్లో కూర్చోపెడతా నంటారేమిటి వెంకయ్య బావగారూ?

వెం: పొలం పని వాడి ఒక్కడిచేత కావడంలేదు. నేను పెద్దవాణ్ణయ్యాను. ఇక అంతా వాళ్ళమీదే వదిలేసి ఇంటి దగ్గర కృష్ణారావూ అంటూ కూర్చుంటాను-

రం: ఆ పల్లెటూరిలో యేమితోస్తుంది. ఏదో బస్తీలో వుండాలిగాని. అయినా అతగాడే మంటాడో కనుక్కోండి.

వెం: ఏమంటాడు, రానంటాడా! ఇల్లూ వాకిలీ వదిలి బస్తీలు తిరుగుతానం టాడా?

[రామారావు ప్రవేశం]

రం: ఏమోయ్ రామారావు! మరి మీ నాన్నగారు ఇంటికి తీసుకోపోతా మంటు న్నారు. నీవేమంటావు?

రా: ఎందుకు ఇంటికి? ఆ పాడుపడ్డ కొంపల్లో ఎవడుంటాడు. క్లార్కు ఉద్యోగానికి అప్లికేషన్ పెట్టాను. అది శాంక్షనై వస్తుంది. ఇక్కడే వుంటాను.

వెం: ఆ నీ గుంపదెగ! పాడుపడ్డ కొంపట్లా? ఇన్నాళ్ళూ ఎక్కడా పెరి గింది? హాయిగా కాలుమీద కాలువేసు కుని కాలక్షేపం చేసే అవకాశంవుండగా, యీ మురికికొంపల్లో - ఊపిరాడని యీ 'సువిశాల' భవనాల్లో - యిరుకుపోయి వుంటానంటావు-పైగా వెధవ వుద్యోగా లాయె! నిముషం తెరిపా యేమన్నా నా? శ్రమేగాని అంతకన్నా మరేముంది? నీకే పైనా పిచ్చా; వెర్రా? ఆ మాత్రం వివేచన జ్ఞానమూ లోపించిందా యేమిటి? చదవేస్తే వున్న మతి పోయిందన్నట్లే వెధ కటికి, నీలాంటివాళ్ళను చూసి! ఇంటిదగ్గిర మీ అన్నయ్యా ఒక్కడే అన్ని పనులూ చూసుకోలేక అవస్థపడు తున్నాడు, నీకు తెలియదు గాని!

రా: అంత చేతకాకపోతే పొలాలు కౌలుకు ఇవ్వండీ; అవస్థపడటం దేనికి? పైగా ఎవర్నో వుద్ధరిస్తోన్నట్లు.

వెం: ఉద్ధరింపా?? — ఓరి! నీకు ఈ బస్తీ పిచ్చెక్కడ పట్టుకుందిరా?

రా: మరి చదువు ఎందుకు చెప్పిం చారు? నన్నూ గొడ్లను కాయించక పోయారా? అన్నయ్యలాగా కొంపలో పడి ఉండేవాడిని.

వెం: అదే నేను చేసిన బుద్ధితక్కువ.

రా: ఇప్పుడనుకొంటే ప్రయోజన మేముంది. మొదటనే ఉండవలసింది.

వెం: నీవు యేదో చదువుకొని ఉద్ధరిస్తా వనుకున్నాను గానీ, ఎప్పుడూ బస్తీల్లో ఏడుస్తావని తెలిసివుంటే ఈ దిక్కుమాలిన చదువు చెప్పించేవాడినిగాను.

రా: ఇంకేమి? ఇక వూరుకోండి! అయినా B.A. దాకా చదివించి కొంపలో పడివుండమంటే నా తరం గాదు. ఏదో ఉద్యోగం చెయ్యాలిగాని—

రం: అవును అంతే మరి—ఇంత డబ్బు ఖర్చుపెట్టి చదివించటం దేనికి?

వెం: సరిపోయింది, మామా అల్లుళ్ళ జంట. చిన్నవాడికి తెలియకపోతే చెప్పడంపోయి, వాడికంటే ముంగు యీయనే వద్దంటుండె. ఇక అనుకునే దేముంది?

రా: సరేగానీండి, ఇక నాకు టైము అవుతున్నది. తహశీల్దారుగారు కచేరీకి సరిగా పదకొండు గంటలకే రమ్మన్నారు. నేను వెళ్లొస్తా నాన్నా!

వెం: ఇంతకూ ఇక్కడనించి కదల నంటావు? అయినా నీకిదేమి గుర్తుద్ధిరా?

రా: మళ్ళీ మొదలెడుతున్నా రెంగుకు? నేను త్వరగా వెళ్ళాలి. ఉద్యోగం చేస్తుంటే చూసి సంతోషించాలిగాని ఇంట్లో పడివుండమంటా రేమిటి?

వెం: లేకనా ఉద్యోగం; ఎందుకురా? ఇంట్లో ఉన్నదే తిని ఇంటిపట్టున పడి ఉండక.

రా: నేను వెళుతున్నాను, లేటవు తున్నది మరి.

వెం: బుద్ధిగడ్డితిని చెప్పించాను వెధవ చదువు. ఈ చదువు లేకపోతే కొంపలో నన్నా పడివుండేవాడివేమో. బస్తీసంబంధ మాయెను. ఇక నా మాట వెనిక్కుతుందీ. పెత్తనానికి నా కొచ్చింది తిప్పలు. వెళ్లి వస్తా బావగారూ! జాగ్రత్తగా చూస్తూ వుండండి.

* * *

సీత: కాఫీపొడి అయిపోయిందండీ!

రామారావు: ... ...

సీత: మిమ్మల్నే! కాఫీపొడి అయి పోయింది.

రా: మొన్ననేగా అరపౌను తెచ్చాను?

సీత: అరపౌను ఎన్నాళ్ళు వస్తుంది!

రా: అయితే రెండు రోజులకు అర పౌను కాఫీపొడి అయితే, నెలకు పదిహేను పౌనులా? ఇట్లాగైతే సంసారం బాగు పడ్డట్టే.

సీత: ఎంగుకు నా మీద విసుక్కుం టారు? నే నేమన్నా కాఫీపొడి మింగు తున్నానా? మీతో పాటు నేనూ గుక్కెడు కాఫీ నీళ్ళు తాగుతున్నాను. దీనికే నేనేదో అంతా మింగుతున్నట్లు...

రా: నువ్వు మింగుతున్నావని ఎం రన్నారు? కొంచెం నాకు వచ్చే జీత కనిపెట్టి, సర్ది, వాడమన్నాను. దీనికే ఇదొకటా వెందుకూ?

సీత: ఎంత సర్దినా మరి రెండురోజు లకే అయిపోతుండె. కొంచెం మీ స్నేహి తుల కివ్వటం సర్దుకోరాదూ?

రా: వేళకొచ్చిన వాడికి మనతో బాటు కాస్త కాఫీవీళ్లు ఇవ్వకుండా ఎట్లా పంపటం? ఏదో సర్దో ఇకనుంచైనా వాడు.

సీత: పనిమనిషి రాలేదు. ఇంకొ కర్తెను మాట్లాడండి, దీనితో వేగలేక పోతున్నాను. చెప్పిన పని పనేమిరా చేయనే చేయదు.

రా: కాస్త ఇల్లువూడ్చి నీళ్లు చల్లుకొనే దానికి మనిషెందుకూ...? మాన్పిస్తే రెండు రూపాయిలు మిగులుతాయిగా...

సీత: నేను మాత్రం ఊడవలేను. వెధవ కొంప, వంటచేసేటప్పటికే నా ప్రాణం తోంది.

రా: సరేకానీ...

సీత: మరి స్నోసీసా, పౌడరుడబ్బీ తెచ్చి పెట్టారూ? అయిపోయి వారంరోజు లైంది. అడిగితే విసుక్కుంటారని ఇంత మటుకూ చెప్పలేదు.

రా: స్నోలు! పౌడర్లు!! ఎందుకూ? అసలే వచ్చే డెబ్బైనాలుగు రూపాయిలు

రు 1000 బహుమానం
లెప్రసీ క్యూర్
(రిజిస్టర్డు)
కుష్ఠు, బొల్లి, సుఖరోగాదులకు
గ్యారంటీ చికిత్స.
అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.
లక్ష్మి అండ్ కో
(రిజిస్టర్డు)
H. O. వాల్తేరు. ఆర్. యస్.
బ్రాంచీలు:
2/135 బ్రాడ్వే, మదరాసు.
గాంధినగర్, విజయవాడ.
కటక్, సికింద్రాబాదు,
రాజమండ్రి etc.

"బ్రదర్. నీకు పది రూపాయలు బాకీ ఉన్నాగదూ?"

"అవును, నాలుగు నెల్ల కింద తీసుకుని మళ్ళీ మొహమేనా చూపించావు కాదు."

"అందుకే వచ్చాను బ్రదర్. ఒక్క పదిరూపాయిలుంటే ఇవ్వవోయ్, అదీ ఇదీ కలిపి ఏకంగా ఇచ్చేస్తాను."

చాలక పస్తు ... కొత్త ఖర్చులు తప్పించాలి

సీత. ఇంతే ఇంతే నేనేమన్నా అడిగితే మరీ కసురుకుంటారు

రా. కసురుకోవటంగాదు ఇవ్వవెప్పుడూ కొద్దిపాటి డెబ్బైనాలుగు రూపాయిలుగదా! ఇంటి అద్దె యిరవైరూపాయిలూ, పాలమనిషికి పది రూపాయిలూ, నెలసరివాడు ఏడు, ఇంకా చాకలివాడికీ, మంగలివాడికీ, నాటికి వీటికి పోగా, సంసారం ఒడుదొడుకులాయను ఎట్లాగడిపోతుంది?

సీత అంతే ఎక్కువ పాకపోతే మీ నాన్నను పంపమనగూడదా ఏమిటి?

రా. సీతా! ఆలోచించే మాట్లాడుతున్నావా? వేలకు వేలు పోసి యీ చదువు చెప్పించినది చాలక వాళ్ళను యింకా నెలనెలా డబ్బు పంపమని పీడించనా? వాళ్ళను పోషించకపోయినా, కనీసం నాముటకు నేను సంపాదించుకొనాలిగాని. వాళ్ళింత చదువూ చెప్పించింది, నేనేదో వూ శ్రేలి, తిమను వుద్ధరిస్తానని గాదూ? వాళ్ళ ఆశలన్నీ అడియాసలు చేసి - డబ్బు డబ్బని చదువుకునే రోజుల్లోలాగా టెలిగ్రాములు కొట్టించటం బాగుంటుందా? అక్కడెయినా తినేవాళ్లు లేరూ? మనకింకా ఎవ్వలేరుగాని, మా అన్నయ కప్పుడే యిద్దరబ్బాయిలా? చేతినిండా ఖర్చు. అయినా యేమనడగను? వలుగురూ నవ్వుతారు...

సీత: ఎందుకు నవ్వుతారేమిటి? ఏమున్నా పరాయి సొమ్ము తెమ్ము ఇటు న్నారా? మీ సొమ్ము మీరు తిరగటానికేమి?

రా. నేను ఇంటి నుంచి వచ్చేసేమిరా దమ్మడీ తెప్పించను. ఏవిధంగానైనా ఈ వచ్చేదానితోనే సరిదిద్దుకోవాలి.

సీత. అవ్వా కావాలంటే బువ్వా కావాలంటే ఎట్లా వస్తుంది? మనం మాత్రం వలుగురిలో హీనంగా ఎట్లావుంటాము. మాట మాటకూ సర్దుకోవలంటారు సర్దుకోవాలని.

రా. అనవసరమైన ఖర్చులు సర్దుకోవాలంటున్నాను. దినం విడిచి దినం సినిమాలకు, అనవసరమైన, స్నేహలకు, చిరతిండ్లకు ఖర్చు పెట్టవద్దని చెప్పేది.

సీత ఇదేమన్నా పల్లెటూరండీ? నోరు బిగించి, కళ్లు మూసుకో కూర్చోవటానికి ఎంత వద్దనుకున్నా రోజుకు హీనపక్షం రూపాయన్నా లేకపోతే బస్తీ కాపురం యెట్లా చేయటం

రా: కానీ తిండిపెట్టు టైము అయిపోతున్నది. తొందరగా ఆఫీసుకు చేరాలి అబ్బబ్బ, యీ బస్తీ కాపురంలో చచ్చిపోతున్నాను ఎంత ఖర్చైనా హరించుకుపోతున్నది.

* * * *

సీత పంకుగలోగులు చంద్రహారం పంపండి మామయ్యా! మరీ బోసిమెడ బాగుండలేదని అంతా అంటున్నారు

వెంకయ్య! చంద్రహార మేమిటమ్మా?

సీత: అదేనండి, మా పెళ్లిలో పెట్టింది. మున్న మీకు పంపారే, అది

వెం అవును పెళ్ళిలో పెట్టిన చంద్రహారం! మున్న నాకు పంపారా? ఎవరూ? యిదేం అర్థంగాకుండా వుంది

సీత అదేమిటి మామయ్యా అట్లా అంటారు ఇక్కడ వుంటే మంచిదిగాదనీ అద్దెకొంప అనీ-పాప్పిగోజులు ఎవరినీ నమ్ముటానికి వీల్లేదనీ-మీ అబ్బాయి నా చంద్రహారం భద్రతికోసం మీకు పంపారు కాదూ? మర్చిపోయారా?

వెం మర్చిపోవటమేమిటి? అసలు చంద్రహారం సంగతే నాకు చెప్పందే?

సీత: పంపామన్నారు మామయ్యా!

వెం. తిమాపాగావుందే! ఏంరా! రామారావు!-అరేయ్. !

రా. (దూరంగా) ఏమిటండీ ..

వెం: ఏమిటి చంద్రహారం అంటుంది అమ్మాయి ఏంచేశావు? నాకు పంపావా?

రా. లేదు. పం .

సీత: పంపామన్నారే? మరేంచేశారు?

వెం: ఏంరా మాట్లాడవే? ఏమయినా అపాయిల్యం జరగలేదుగదా.

రా: లేదు లెండి అమ్మేశాను ..

సీత: ఆఁ! ఎందుకు అమ్మారు! ఎందుకండీ??

రా: ఎందుకా, వచ్చేడబ్బు చాలక. మరి ఎట్లానడుస్తున్నదనుకున్నావు బస్తీకాపురం.

వెం: ఓరి వెధవా! నీ ఏర్పు ఇదా! పైగా ఇంట్లోవన్నీ అమ్మి నీ బస్తీకాపురం ఏమటిరా? సంపాదించటంలా; ఏదో నౌకరీ యేడుస్తున్నావుగా?

రా. నాకు వచ్చే కొద్దిజీతం చాలక...

వెం. అంతే చాలకపోతే పంపమని అఘోరించకపోయావు పైకం పంపే వాణ్ణిగా...

సీత నేనూ అదే చెప్పావండి - వేలకు వేలూ ఖర్చు చేయించారుట! వుద్ధరిస్తారని మీరనుకున్నారట! అందుకని పంపమని రాయనంటే రాయనని కూచున్నారు.

వెం. ఓరి నీ—ఎల్లాగూ వుద్ధరిస్తావని మేం అనకోలేదులే! పంపమంటే కొంతగాకపోతే కొంతయినా పంపేవాళ్లంగా - ఇక్కడిలాగా మేమేం అక్కడ పస్తులుండక్కర్లేదాయె ఇదేం గుర్తుద్దిరా! ఆడదాని సొమ్ము అమ్మికూర్చున్నావా? ఎంత కాని పని! అవ్వ! చెప్పకుంటే సిగ్గు

రా అనండి ఇంకా అనండి! నేను చేసుకున్నది యింతానూ! మీరు ఎంత చెప్పినా వినక ఊడిని కార్యాలకుపోయి కొంపమీదికి తెచ్చుకున్నాను. చేసుకున్నదానికి అనుభవిస్తున్నాగాని మరేం ఎక్కువ గాదు.

సీత. మిగిలింది ఏముంది? కాదూ కూడదంటే, నామీద విరుచుకపడతారు!- నేనేదో అనవసరపు ఖర్చులు చేస్తున్నట్లు కాకపోతే. నేను చేసేవాటిలో యేది అనవసరమైనదో కొంచెం చెప్పండి మాద్దాం!

రా ఏదా? ప్రతిదీను. స్నేహలూ, పౌడర్లూ—రిబ్బన్లు ..

సీత. అమ్మయ్యా - అవ్వి దొరికేవి పాధింపులకు. అవి మీకు అనవసరమయితే అయినాయేమో గాని నాకు అత్యవసరం సుమండీ! అవ్వి లేకుండా దెబెముఖం వేసుకొని నేనుండలేను - మీ కెంత కోపం వచ్చినా సరేగాని!

వెం. సరే! ఏడ్చినట్లే వున్నది గాని మీ బస్తీకాపురం; కొంపకు చేరండి. సుఖంగా పడిఉందురుగాని, నేను ఒద్దురా! మనకు బస్తీమోజులూ, బస్తీకాపురాలూ అంటే విన్నారా! ఇప్పుడు అఘోరిస్తే ప్రయోజన మేముంది ఏదైనా తడిపితే గాని గుడిశ కప్పరని పెద్దలు ఊరికే అన్నారా!

★

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Madras